# గిరిజనేతరులకు 'పోడు' పట్టాలు

- **ఇప్పటికే అర్హులైన ఆదివాసులకు అందజేసిన రాష్ట్ర ప్రభుత్వం**
- **ఈసారి అధికారంలోకి రాగానే గిరిజనేతరులకు పంపిణీ**

మంచిర్యాల, అక్టోబర్ 22(నమస్తే తెలంగాణ ప్రతినిధి) : పోడునే నమ్ముకొని వ్యవసాయం చేసుకుంటున్న తమకు ఆ భూములపై హక్కులు కల్పించాలనే గిరిజన, ఆదివాసుల చిరకాల స్వప్నాన్ని తెలంగాణ సర్కారు సాకారం చేసింది. దశాబ్దాలపాటు ఎన్ని పోరాటాలు చేసినా, ఎన్ని ఉద్యమాలు చేసినా గత పాలకులు పట్టించుకోలేదు. భూమిపై హక్కులు కావాలి అన్న రైతుల చేతికి సంకెళ్లు వేయించినయ్. మక్కిలు ఇరగగొట్టి జైళ్లలో కూర్చొబెట్టినయ్. పోడు రైతుల కష్టాలు ఎరిగిన సీఎం కేసీఆర్ సారు. గిరిజన, ఆదివాసులకు పోడు భూములపై హక్కులు కల్పించారు. జల్, జంగల్, జమీన్ నినాదం ఇచ్చిన ఆదివాసీ పోరాట యోధుడు కుమ్రం భీమ్ జిల్లా నుంచి రాష్ట్రవ్యాప్తంగా పోడు పెట్టాలు పంపిణీ చేసి చూపించారు. అసాధ్యం అనుకున్న దాన్ని సుసాధ్యం చేయడంతోపాటు పట్టాలు పొందిన పోడు రైతులకు రైతుబంధు కూడా ఇచ్చిండు. ఇప్పుడు దశాబ్దాలుగా పోడు సాగు చేస్తున్న గిరిజనేతరులకు పట్టాలు ఇవ్వాలనే నిర్ణయం తీసుకున్నాడు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో ఈ అంశాన్ని చేర్చిండు. దీనిపై పోడు సాగు చేస్తున్న గిరిజన నేతరులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మన సున్న కేసీఆర్ మా మనసులో ఉన్న ఆశను తెలుసుకొని పట్టాలు ఇస్తామని హామీ ఇవ్వడం గొప్ప విషయం అని వెయినోళ్ల పొగుడుతున్నారు. పట్టాలు రావాలంటే మరోసారి బీఆర్ఎస్ కు పట్టం కట్టాలని స్పష్టం చేస్తున్నారు.

### పట్టాలు అందుకున్న రైతుల వివరాలు

| జిల్లా | రైతులు | ఎకరాలు |
|---|---|---|
| నిర్మల్ | 5,182 | 1,40,054 |
| మంచిర్యాల | 2,403 | 5024 |
| ఆసిఫాబాద్ | 11,753 | 47,130 |
| ఆదిలాబాద్ | 12,222 | 31,683 |

### భూమికి అన్ని హక్కులు వస్తాయి



దస్తురాబాద్,అక్టోబర్ 22 : బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత గిరిజనేతరులకు కూడా పోడు పట్టాలను పంపిణీ చేస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది. నాకు రెండెకరాల పోడు భూమి ఉంది. దాదాపు పదేళ్ల నుంచి పోడు భూమిలో వరి పంట సాగు చేస్తున్నా. భూమి ఉండి పట్టా లేక పోవడంతో పంట చేతికి వ చ్చాక అమ్ముకోవాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నాం. పోడు పట్టాలు గిరిజనేతరులకు అందజేస్తే అన్ని ఇబ్బందులు తొలిగిపోనున్నాయి. సాగు భూమిపై నాకు సర్వహక్కులు వస్తాయి. పట్టాలు లేక రైతు బంధు, రైతు బీమా పథకాలను నష్టపోతున్నాం. గిరిజనేతరులకు పోడు పట్టాలు ఇస్తే రైతు బంధు, రైతు బీమా పథకాలకు అర్హులం అవుతాం. సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టోలో పెట్టి చాలా మంచి నిర్ణయం తీసుకున్నారు.

**-కుదురుపాక అంజయ్య, బుట్టాపూర్**

### మాతాత కాలం నుంచి సాగు చేస్తున్నం..



కోటపల్లి, అక్టోబర్ 21: మా తాతల కాలం నుంచి పోడు భూములు సాగు చేసుకుంటున్నం. నేను కూడా అదే భూమిని సాగు చేస్తున్న. కానీ గిరిజన రైతులకు పోడు భూముల పట్టాలు అంటే భయపడిన. కేసీఆర్ సార్ సీఎం అయిన తర్వాత పోడు భూములు సర్వే చే,సి నేను గిరిజనుడిని కాకపోయినా సాగు చేసుకుంటున్న ఎకరన్నర భూమికి పట్టా ఇచ్చిండు. మళ్లీ కేసీఆర్ గవర్నమెంట్ వస్తే నాలాగా భూములు సాగు చేసుకుంటున్న గిరిజనేతరుల భూములకు పట్టాలు ఇస్తా అని చెప్పడం చాలా సంతోషంగా ఉంది. కేసీఆర్ సీఎం అయిన తర్వాత ప్రతి ఒక్కరిని సమానంగా చూసుకుంటున్నాడని చెప్పడానికి ఇదే ఉదాహరణ. కేసీఆర్ మళ్లీ తప్పక సీఎం అయితడు. గిరిజనేతరుల భూములకు తప్పక పోడు పట్టాలు అందజేస్తడు.

**-పెద్దపోలు సత్తయ్య, అర్జునగుట్ట(కోటపల్లి)**

### అందరికి పట్టాలు ఇస్తడు



కోటపల్లి, అక్టోబర్ 21: కేసీఆర్ సార్ గిరిజనేతరులకు కూడా పోడు పట్టాలు ఇస్తా అని చెప్పిండంటే తప్పకుండా అందరికి ఇస్తడు. మా తాతల దగ్గర నుంచి మేం ఎకరం భూమి సాగు చేసుకుంటున్నం. ఇటీవల కేసీఆర్ సార్ పోడు పట్టాల భూములకు పట్టాలు పంపిణీ చేసిండు. గిరిజనేతరులైన మాకు కూడా పట్టా ఇచ్చిండు. భూమిని నమ్ముకొని ఏండ్లకొద్ది బతుకుతున్న మాకు ఆ భూముల పై హక్కులు కల్పించి కేసీఆర్ మాకు దేవుడయ్యిండు.

**-కూసం సంతోష్, అర్జునగుట్ట**



అన్నదానం చేస్తున్న ముస్లింలు

## అన్నదానం

*దండేపల్లి, అక్టోబర్22: దండేపల్లి మండలంలోని తాళ్లపేటలో ప్రతిష్టించిన దుర్గామాత విగ్రహం వద్ద సీనియర్ జర్నలిస్ట్ ముస్తాఫా ఆధ్వర్యంలో ముస్లింలు అన్నదానం నిర్వహించారు. గ్రామానికి చెందిన హిందూ-ముస్లింలు పాల్గొని మతసామరస్యాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో నాయకులు దావూద్‌ఖాన్, సల్లు, రహీం, అలీం, జాఫర్‌ఖాన్, శంశీర్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.*

## సూరిబాబు రాజీనామా..?

*బెల్లంపల్లి, అక్టోబర్ 22: బెల్లంపల్లి మున్సిపల్ మాజీ చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మత్తమారి సూరిబాబు ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించడం స్థానికంగా చర్చనీయాంశమైంది. బెల్లంపల్లిలో ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ రాజీనామా విషయం వెల్లడించారు. అదీ కాస్తా సోషల్ మీడియాలో వైరల్ కావడంతో తాను ఏదో పిచ్చాపాటిగా మాట్లాడుతూ చెప్పానని, అలాంటిదేమి లేదని దాటవేశారు. కాంగ్రెస్ పార్టీ బెల్లంపల్లి నియోజకవర్గ అభ్యర్థిగా గడ్డం వినోద్‌ను ప్రకటించినప్పటి నుంచి బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కుమ్ములాటలు మరింతగా ఎక్కవయ్యాయని తెలుస్తోంది. తాజాగా మాజీ మున్సిపల్ చైర్మన్ చేసిన వాఖ్యలు దీనికి మరింత బలం చేకూరుతున్నాయి.*

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.






పూజలు చేస్తున్న ఎమ్మెల్యే ఆత్రం సక్కు, జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్, అభ్యర్థి కోవలక్ష్మి, మాజీ ఎంపీ నగేశ్

## సీఎం కేసీఆర్‌తోనే సుభిక్ష పాలన

నార్నూర్, అక్టోబర్22: సీఎం కేసీఆర్‌తోనే సుభిక్ష పాలన సాధ్యమవుతుందని ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ రాథోడ్ జన్దాన్, ఎమ్మెల్యే ఆత్రం సక్కు, మాజీ ఎంపీ గోడాం నగేశ్ అన్నారు. నార్నూర్ మండలంలోని దుప్పాపూర్ గ్రామంలోని బుద్ధవిహార్ ప్రాగంణంలో ఉమ్మడి మండలంలోని పార్టీ శ్రేణులతో ఆదివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మికి ఘన స్వాగతం పలికారు. గౌతమ బుద్ధుడికి పూజలు చేసి అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ అభ్యర్థి కోవ లక్ష్మి గెలుపునకు కృషి చేయాలని అందరూ కోరారు. నియోజక వర్గ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని బీఆర్ఎస్ అభ్యర్థి కోవ లక్ష్మి అన్నారు. ఎంపీపీ కనక మోతుబాయి, సర్పంచుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ గజానంద్‌నాయక్,బీఆర్ఎస్ పార్టీ ఉమ్మడి మండలాల అధ్యక్షులు మెస్రం హన్మంత్‌రావ్, పుసం బాదిరావ్, గాదిగూడ వైస్ ఎంపీపీ మర్సివనే యోగేశ్, మాజీ జడ్పీటీసీ రూపావతిజ్ఞానోబాపుష్కర్,మాజీ ఎంపీపీ మీరబాయి, ఇంద్రవెల్లిమార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తొడసం నాగోరావ్, ఆడే సురేశ్, యుర్వేత రూప్‌దేవ్, కొడప జాకు, తదితరులున్నారు.

## చెరువులో పడి కూలీ మృతి

నెన్నెల, అక్టోబర్22: నెన్నెల కు చెందిన జంబిశెట్టి భీమేశ్ (55) ఆదివారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందాడు. భీమేశ్ స్థానిక రైస్‌మిల్లులో దినసరి కూలీగా పని చేస్తున్నాడు. అప్పుడప్పుడు వ్యవసాయ పనులకు కూడా వెళ్తుంటాడు. ఆదివారం ఇంటి నుంచి పనికని వెళ్లాడు. తాగిన మైకంలో నందులపల్లి సమీపంలోని చెరువు వద్దకు వెళ్లాడు. అక్కడ పశువుల కాపరులతో గొడవ పడ్డాడు. తాగి వారిని ఇష్టమున్నట్లు తిట్టడంతో పశువుల కాపరులు బీమేశ్ భార్య సమ్మక్కకు ఫోన్ చేసి తాగి తిడుతున్నాడని చెప్పారు. అంతలోనే బీమేశ్ చెరువు నీటిలోకి దిగి అందులో పడి పోయాడు. గమనించిన పశువుల కాపరులు వెంటనే నీటిలో పడి పోయిన విషయాన్ని భార్యకు ఫోన్ చేసి చెప్పారు. కాపాడడానికి కాపరులు నీటిలోకి దిగి ఒడ్డుకు తీసుకు వచ్చారు. అప్పటికే భీమేశ్ మృతి చెందాడు. ఈ మేరకు భార్య సమ్మక్క భీమేశ్ మృతిపై అనుమానం ఉన్నట్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్ఐ పుప్పాల శ్యాంపటేల్ తెలిపారు.

## గుడుంబా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

నెన్నెల, అక్టోబర్ 22: మండలంలోని జోగాపూర్ వద్ద అక్రమంగా గుడుంబా తరలిస్తున్న భూక్యా రవిని పట్టుకున్నట్లు ఎస్ఐ శ్యాంపటేల్ తెలిపారు. ఆదివారం జోగాపూర్ క్రాస్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా నార్వాయిపేట గ్రామానికి చెందిన భూక్యా రవి నంబర్ లేని ద్విచక్ర వాహనం పై గుడుంబాను మైలారం గ్రామానికి తరలిస్తుండగా గుర్తించామన్నారు. దాదాపు 36 లీటర్ల గుడుంబా ఆయన వద్ద లభ్యమైందని, దీని విలువ రూ. 35,800 ఉంటుందన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.



క్రీడాకారులను అభినందిస్తున్న అకాడమీ చైర్మన్, ప్రతినిధులు

## ఆలిండియా చెస్ టోర్నమెంట్‌లో సత్తా

ఆసిఫాబాద్ టౌన్, అక్టోబర్ 22: కుమ్రం భీం జిల్లాకు చెందిన అజ్మీర రాజేంద్రప్రసాద్ ఆలిండియా చెస్ టోర్నమెంట్ లో రేటింగ్ సాధించి తన సత్తా చాటాడు. కుమ్రం భీం జిల్లా నుండి అంతర్జాతీయ స్థాయిలో రేటింగ్ సాధించిన మొట్టమొదటి ప్లేయర్ గా నిలిచాడని అర్జున చెస్ అకాడమీ చైర్మన్ కోట సుధాకర్ అన్నారు. ఈ నెల 17 నుంచి 22 వరకు కరీంనగర్‌లో జరిగిన ఆలిండియా చెస్ టోర్నమెంట్‌లో జిల్లా క్రీడాకారులు తమ సత్తా చాటారు. ఆదర్శ పాఠశాల కు చెందిన దుర్గం విద్య అండర్ 15 విభాగంలో మొదటి స్థానంలో నిలిచింది, దుర్గం ప్రమీల సీనియర్ విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచిందని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ తెలిపారు. పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి జిల్లాకు పేరు తీసుకువచ్చిన క్రీడాకారులను వ్యాయామ ఉపాధ్యాయుడు తిరుపతి, అర్జున అకాడమీ డైరెక్టర్ పిడుగు స్వరూప, జిల్లా అసోసియేషన్ సభ్యులు బూడిది గోపాలకృష్ణ, కుమ్మరి మల్లేశ్, తుపాకుల రవి ,గోపిరెడ్డి, గుజ్జె మల్లేశ్, నరేశ్, రాజేశ్ తదితరులు అభినందించారు.